క్లుప్తంగా

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

నల్లగొండ రూరల్ : ఆర్టీసీ ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనల కోసం శుక్రవారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 8688195076 నంబర్‌కు ఫోన్ చేసి తగిన సలహాలు ఇవ్వాలని కోరారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ : హమాలీ వర్కర్స్‌కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న చేపట్టిన హైదరాబాద్‌లోని లేబర్ కమిషన్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అబ్బనగోని యాదయ్య, గొట్టి వెంకటయ్య, మోర యాదయ్య, మానుపాటి యాదయ్య, రాజిరెడ్డి, పానకత్తుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నకిరేకల్ : మండలంలోని మర్రూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు గురువారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. అనంతరం నర్సరీని సందర్శించారు. ఆమె వెంట సర్పంచ్ వలిశెట్టి స్వప్నశ్యాంసుదర్, పంచాయతీ కార్యదర్శి జగన్, భీమనబోయిన సతీష్, పుట్ట భాస్కర్, జానకిరాములు తదితరులు ఉన్నారు.

మునుగోడు : ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ విజయ్ భాస్కర్ సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన ఎంపీఓ సుమలతతో కలిసి గూడపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులు పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట సర్పంచ్ కంచి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు తదితరులు ఉన్నారు.

వృద్ధురాలికి చేయూత



దాత కోటయ్యను సన్మానిస్తున్న సర్పంచ్

నార్కట్‌పల్లి : మండలంలోని గోపాలాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు కళ్లపల్లి లక్ష్మమ్మకు నార్కట్‌పల్లికి చెందిన ప్రజ్ఞాపురం కోటయ్య అండగా నిలిచారు. లక్ష్మమ్మ భర్త చాలాకాలం క్రితం మృతి చెందాడు. నిరుపేద అయిన ఆమెకు ఇంటి నిర్మాణానికి కోటయ్య తన భార్య భారతమ్మ జ్ఞాపకార్థం లక్షా 50 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కోటయ్యను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భద్రాచలం, శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ సైదులు తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

నాంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ ఇక్బాల్, శ్వేత, సీహెచ్ఓ వెంకటేష్, శ్రీను, మాధవి, పుష్ప, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అకస్మాత్తుగా గుండెపోటు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం నార్కట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సారా సుల్తానా అధ్యక్షతన శిక్షకులు డాక్టర్ ప్రదీప్‌బాబు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, విమల, బి. పద్మ, చంద్రకళ, శైలజ, శేఖర్, గీత, లిల్లీగ్రేస్, శ్రీనయ్య తదితరులున్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం



తాటికొండ సైదులు మునుగోడు

మునుగోడు : బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన తాటికొండ సైదులు యాదవ్ నియామకమయ్యారు. ఈమేరకు గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి జిల్లా కార్యాలయంలో సైదులుకు నియామక పత్రం అందించారు.

చండూరు అధ్యక్షుడిగా ఓంకారం

చండూరు : బీజేపీ చండూరు మండల అధ్యక్షుడిగా ఉడతలపల్లి గ్రామానికి చెందిన కొరిమి ఓంకారం నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలో ఓంకారంకు నియామక పత్రం అందజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మే 4వ తేదీన జరగనున్న జాతీయ ప్రార్థన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు తీగల జాన్ శాస్త్రి కోరారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం పట్టణంలోని బీటీఎస్ చర్చిలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఐజక్ రామ్, ప్రధాన కార్యదర్శి కన్నా డేవిడ్, కోశాధికారి పి.జాన్‌బాబు, లాజరస్, కట్ట మోజెస్, జి.సాల్మన్, రాజ్‌కుమార్, ప్రసాద్‌కుమార్, జయచంద్, ఎం.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన ధాన్యం నిల్వలు

- కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న 16 వేల ధాన్యం బస్తాలు
- రెండు రోజులుగా నిలిచిన ఎగుమతులు
- ఆందోళనకు గురవుతున్న రైతులు



శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ యార్డులో పేరుకుపోయిన ధాన్యం బస్తాలు

శాలిగౌరారం : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో రెండు రోజులుగా ధాన్యం బస్తాల ఎగుమతులు జరుగకపోవడంతో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. లారీలు రాకపోవడంతో ఎక్కడి బస్తాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గురువారం నాటికి 16000 బస్తాలు నిల్వ ఉన్నాయి. అందులో శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలోని పీఏసీఎస్ కేంద్రంలోనే అత్యధికంగా 5వేల బస్తాలు నిల్వ ఉన్నాయి.

12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మండలంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం 12 కేంద్రాలను ప్రారంభించింది. వాటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 6, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నాలుగు, ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. ఐకేపీ ఆధ్వర్యంలోని గురుజాల, భైరవునిబండ, మనిమద్దె, చిత్తలూరు, రామాంజాపురం, రామగిరి కేంద్రాల్లో 6100 బస్తాలు, పీఏసీఎస్ ఆధ్వర్యంలోని శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, అడ్లూరు, మాధారంకలాన్ కేంద్రాల్లో 8900 బస్తాలు, ఎన్‌డీఎంఎస్ ఆధ్వర్యంలోని ఎస్‌జి కొత్తపల్లి, తుడిమిడి కేంద్రాల్లో వెయ్యి బస్తాలు కొనుగోలు జరిగి ఎగుమతులు కాకపోవడంతో నిల్వ ఉన్నాయి.

మిల్లర్ల పేచీలు

ధాన్యం నాణ్యతగా ఉన్నప్పటికీ తాలు, పొట్టిపాడవు గింజల పేరిట కేంద్రాల నుంచి వెళ్లిన ధాన్యం దిగుమతులు చేసుకోకుండా మిల్లర్లు పేచీలు పెడుతున్నారు. దీంతో రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లి తూకం కోతలకు ఒప్పందం చేసుకోవాల్సి వస్తోంది. కేంద్రాల్లో ఇప్పటికే ధాన్యం బస్తాలు నిల్వ ఉండడంతో కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్లు నిలిపివేశారు. ఇప్పటికే రెండుమార్లు అకాల వర్షాలు పడడంతో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం కొనుగోలుతోపాటూ ఎగుమతులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

సగం ధాన్యం తూకం వేశారు



శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాల నిల్వలు పేరుకుపోయాయి. లారీలు రాకపోవడంతో రెండు రోజులుగా ఎక్కడి బస్తాలు అక్కడే ఉన్నాయి. సగం తూకంవేసి మిగిలిన ధాన్యాన్ని నిలిపివేశారు. ఇప్పటికే అకాల వర్షాల వల్ల ధాన్యం ఆరబోసేందుకు నానా అవస్థలు పడ్డాం. లారీలు అధికంగా కేటాయించి ధాన్యం కొనుగోలు, ఎగుమతులు వేగవంతం చేయాలి.

– ఆదె ఈదయ్య, రైతు, శాలిగౌరారం

మిల్లర్లపై చర్యలు తీసుకుంటాం



కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం బస్తాల తరలింపు కోసం రవాణా కాంట్రాక్టర్‌ను అప్రమత్తం చేశాం. స్థానికంగా ఉన్న లారీలు సరిపోకపోతే ఇతర ప్రాంతాల నుంచి లారీలను రప్పించి రవాణా ఆగకుండా చర్యలు తీసుకుంటాం. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– నాగేశ్వరరావు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్, నల్లగొండ

ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్న కేసీఆర్



గులాబీ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నల్లగొండలోని తన నివాసం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమ అభ్యున్నతి కోసం పాటు పడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు. సీఎం కేసీఆర్ చావు అంచుకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో తలపెట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయలని ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ పెరిక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, జిల్లా కార్యదర్శి చింతపల్లి బాలకృష్ణ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గోపాల్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జిల్లా కేంద్రంలో శుక్రవారం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేపట్టబోయే నిరుద్యోగ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కోరారు. నకిరేకల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గం నుంచి ప్రజలు భారీగా కదిలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వేదాసు శ్రీధర్, కోట పుల్లయ్య, యూసఫ్ జానీ, గునగంటి రాజు, అలుగుబెల్లి మహిందర్‌రెడ్డి, బయ్యా మారయ్య, కొత్తపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : నల్లగొండలో నిర్వహించే నిరుద్యోగుల నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు కూసుకుంట్ల రాజారెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

నకిరేకల్ : జిల్లా కేంద్రంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబోయే నిరుద్యోగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ నేత దైద రవీందర్ కోరారు. నకిరేకల్‌లో కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట గాజుల సుకన్య, యూసఫ్ తదితరులు ఉన్నారు.

మునుగోడు : నల్లగొండలో శుక్రవారం నిర్వహించే నిరసన ర్యాలీకి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నిరుద్యోగులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ కోరారు. గురువారం ఆయన మునుగోడులో విలేకర్లతో మాట్లాడారు. పాల్వాయి చెన్నారెడ్డి, బొడ్డు యాదయ్య గౌడ్, ప్రదీప్ రెడ్డి, దాసరి గోవర్ధన్, అనిల్, దినేష్, వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వడ్డెపల్లి భాస్కర్ గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీకి తరలివెళ్తామన్నారు.

నేడు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

చిట్యాల : ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను చిట్యాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ యువజన కాంగ్రెస్ నాయకుడు పల్లపు చందు ఆధ్వర్యంలో శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు చిట్యాల మండల యువజన కాంగ్రెస్ నాయకుడు వడ్డెగాని వెంకన్న గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దీక్ష శిబిరాన్ని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి సందర్శిస్తారని పేర్కొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల నిరవధిక సమ్మె



చండూరులో వీఓఏల సమ్మెకు మద్దతు తెలుపుతున్న పాల్వాయి స్రవంతి

రామగిరి(నల్లగొండ) : తమ సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు చేపట్టిన దీక్ష 11వ రోజు తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కొనసాగింది. గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, వీఓఏలు మంత్రాల మంగమ్మ, ఎలక కోటి రెడ్డి, వసంత తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెకు కాంగ్రెస్ సంఘీభావం

కేతేపల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె పదకొండో రోజు గురువారం కొనసాగింది. సమ్మెకు టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ సంఘీభావం తెలిపి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు నకిరెకంటి మంగమ్మ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తండు సుమీల, ఏడాకుల సంధ్య, ప్రధాన కార్యదర్శి కాడంగి వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పు చేసి వీఓఏల నిరసన

మర్రిగూడ : వీఓఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారం 11వ రోజుకు చేరుకుంది. శిబిరం వద్ద వీఓఏలు వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చంద్రకళ, మంజుల, పద్మ, సిరియాల, పాపాచారి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య సమ్మెకు సంఘీభావం తెలిపారు. టీడీపీ నాయకుడు నూకల శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బూరుగు తిరుమలేష్, గద్దపాటి వెంకటేశ్వర్లు, దందె సైదులు, పాపయ్య, వీఓఏలు పాల్గొన్నారు.

నాంపల్లి : వీఓఏల సమ్మెకు గురువారం రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఓఏలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కృష్ణారెడ్డి, తెలంగాణ అమర వీరుల ఆశయాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొరే సాయిరాం, కొండయ్య, వేలాద్రి, హనుమంతు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

చండూరు : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తొమ్మిదేళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాల్వాయి స్రవంతి అన్నారు. చండూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన దీక్షకు ఆమె సంఘీభావం తెలిపారు. తక్షణమే వీఓఏల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, వీఓఏలు పాల్గొన్నారు.

శాలిగౌరారం : వీఓఏలు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.

మే డే వారోత్సవాలను జయప్రదం చేయాలి

నకిరేకల్ : మే డే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 1 నుంచి 7 వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రతి ఊరిలో జెండాలు ఎగురవేయాలన్నారు. వంటెపాక వెంకటేశ్వర్లు, తాడ్వాయి రాములు, వీరయ్య, కృష్ణ, మల్సూర్, నాగార్జున, మహేష్, యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

చిట్యాల : మే 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న మే డే వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. చిట్యాలలో గురువారం సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నారబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, పామనగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, లడే రాములు, రుద్రారపు పెద్దులు పాల్గొన్నారు.

చిట్యాల : బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మే డే వేడుకలను విజయవంతం చేయాలని పార్టీ మున్సిపల్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సిలువేరు ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కోరారు. చిట్యాలలో బీఆర్ఎస్ పట్టణ కార్మిక విభాగం అధ్యక్షుడు పోలెపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, కోఆప్షన్ సభ్యులు పద్మ యాదయ్య, జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, జడల నర్సింహ, పోకల ముత్తయ్య, పాల లక్ష్మయ్య, శేఖర్ పాల్గొన్నారు.

నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేయాలి



పాదయాత్రలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

నాంపల్లి : నక్కలగండి ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. 8వ రోజు పాదయాత్రలో భాగంగా గురువారం తుంగపహాడ్, మల్లపురాజుపల్లి, తిరుమలగిరి, పస్నూర్ గ్రామాల్లో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజచారి, శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, గురిజ రామచంద్రం, బొలుగూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం అందించాలి

చండూరు(గట్టుప్పల) : రేషన్ డీలర్లకు గౌరవ వేతనం అందించాలని డీలర్ల సంఘం గట్టుప్పల మండల అధ్యక్ష, కార్యదర్శులు మునుకుంట్ల అమృత, ఖమ్మం సంతోష ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన డీలర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.30 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.40 వేల వేతనం ఇవ్వాలన్నారు. మే 1 తేదీన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో జరిగే ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల సమావేశానికి భారీగా తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో నరేందర్, వెంకటేష్, సరోజ, జంగయ్య, వెంకటమ్మ పాల్గొన్నారు.

మహాత్మా భగీరథ జయంతి

రామగిరి(నల్లగొండ) : మహాత్మా భగీరథ జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా బీసీ అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ చిత్రపటానికి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. బాలకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ కార్యదర్శి సైదులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ యాదగిరి రెడ్డి కుటుంబానికి పరామర్శ

మునుగోడు : ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఎంపీపీ మాదిరెడ్డి యాదగిరిరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం కొరటికల్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా యాదగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట మేకల ప్రదీప్‌రెడ్డి, బొల్లం వెంకన్న, మేకల మల్లయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

మర్రిగూడ : బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపనకు దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన 10వేల కి.మీ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గిరి మహారాజ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో పాదయాత్ర ముగింపు సభ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. వినోద్, జగన్, రాజు పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి

చండూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్, నల్లగంటి సత్యం, రవి, రాసాల వెంకన్న పాల్గొన్నారు.


సభకు భారీగా తరలిరావాలి

మునుగోడు : చౌటుప్పల్‌లో మే 4వ తేదీన నిర్వహించే దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సభకు ప్రతి టీడీపీ కార్యకర్త హాజరుకావాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు. గురువారం మునుగోడులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అప్పారావు, లింగయ్య, పార్వతమ్మ, శ్రీకాంత్, ఎండీ షరీఫ్, లింగయ్య, సుబ్బారావు, యాదయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

కేతేపల్లి : హైదరాబాద్–విజయవాడ 65 నంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు గురువారం కేతేపల్లిలో ఆయన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కె.శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్, కప్పల సైదులు, పాపయ్య, మంగమ్మ, అనిల్, అశోక్, కొండ కృష్ణ, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం



సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్

నల్లగొండ టూటౌన్ : కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని 14వ వార్డు చర్లపల్లి, 35వ వార్డు రాఘవేంద్ర కాలనీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం త్వరలోనే పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌన్సిలర్లు బొజ్జ శంకరయ్య గుర్రం ధనలక్ష్మి, ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫార్మా అనుమతులు రద్దు చేయాలి

మునుగోడు : ఫార్మా కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని చండూరు మార్కెట్ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏడు రోజులుగా గ్రామస్తులు దీక్ష చేస్తున్నారు. గురువారం గౌడ కులస్తులు కొనసాగించిన దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, గౌడ సంఘం అధ్యక్షుడు జాజుల నర్సింహగౌడ్, నందిపాటి వెంకన్న, వెంకటయ్య, రవి, యాదయ్య, చిన్న వెంకటయ్య, మల్లయ్య, భూపాల్, పరమేష్, లింగస్వామి, అంజయ్య, శేఖర్, కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



కరపత్రాన్ని విడుదల చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు : మండలంలోని కోతులారం గ్రామంలో శ్రీశ్రీ కేదారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా మే 2, 3 తేదీల్లో నిర్వహించే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఆలయ కమిటీ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని దేవాదాయ శాఖ అధికారి అనిల్ కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేసి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల పారిజాతసత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు జాజుల కోటయ్య, గుర్జ నర్సింహ గౌడ్, నల్ల నాగిరెడ్డి, గండు రవీందర్, చిన్నోజు భిక్షంచారి, జాజుల రవీందర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

శాలిగౌరారం : పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలను కేంద్రం వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఆకారం గ్రామంలో గురువారం ఉపాధి కూలీలు చేస్తున్న పనివద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. సంఘం మండల కార్యదర్శి మక్క బుచ్చిరాములు, ఇస్మాయిల్, సైదులు, అయిలయ్య, కరుణ, రాంబాబు, ఆంజనేయులు, భారతమ్మ, సాయిలు, దుర్గమ్మ, కైలాభి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సెలబ్రేషన్ డే

మర్రిగూడ : మండలంలోని కొండూరు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పూర్వ ప్రాథమిక విద్య సెలబ్రేషన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు రెండు సంవత్సరాలపాటు ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకోవడంతో వారికి అసెస్మెంట్ కార్డ్స్ అందించామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, లక్ష్మీ, మస్రు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చర్చి శత వసంతాల వేడుకలు



మత గురువులను సన్మానిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో గల యేసు తిరుహృదయ చర్చి శత వసంతాల మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ చర్చిని 1923లో నిర్మించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక చర్చి విచారణ గురువు జోసఫ్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు పొరుగు జిల్లాలోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ మత గురువులు, మత కన్యలు, ఏసు క్రీస్తు భక్తులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు ఫాదర్ పూల అంతోని హాజరై సందేశాన్ని ఇచ్చారు. వేడుకల్లో స్థానిక సర్పంచి బడుగుల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని క్రైస్తవ మత గురువులను సన్మానించారు. డాక్టర్ బడుగుల యశ్వంత్‌యాదవ్, కొంక జయరాజు, మెల్కిరాజు, అనిల్‌కుమార్, కనుమూరి శౌరీలు బల్ల జోజయ్య తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



ఎలికట్టెలో కంటి అద్దాలు అందజేస్తున్న ఎంపీపీ కొలను సునిత

చిట్యాల : అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని చిట్యాల ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్ అన్నారు. చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో గురువారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పరీక్షలు చేయించుకున్నవారికి కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య గౌడ్, ఎంపీటీసీ గొలనుగొండ దశరథ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఉస్కిళ్ళ నాగరాజు, వైద్యాధికారి డాక్టర్ గట్టు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెంలో గల శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఇండ్లూరు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ శికాకోళ్ళ రామలింగయ్య తన భార్య రేణుక జ్ఞాపకార్థం గురువారం రూ. 2 లక్షల విలువ గల చెక్కు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్తినేని శ్రీదేవిశ్యాంసుదర్, ఎంపీటీసీ ముత్తినేని అనూషనాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వనపర్తి అంజయ్య, ఆలయ చైర్మన్ వనపర్తి కొండయ్య, అర్చకుడు రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న రామలింగయ్య

వ్యాపారం బాగా సాగుతుందా..



చాయ్ తాగుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం నార్కట్‌పల్లి నుంచి హైదరాబాద్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల సభకు వెళుతూ మార్గమధ్యలో చిట్యాలలోని హనుమంతు టీ స్టాల్ వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా టీ స్టాల్ యజమాని జంపాల యాదయ్య అందించిన చాయ్ తాగారు. చాయ్ వ్యాపారం ఎలా జరుగుతోందని ఆరా తీశారు. అక్కడికి చాయ్ తాగేందుకు వచ్చిన స్థానికులతో ఎమ్మెల్యే ముచ్చటించారు.